## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

గురువారం, ఫిబ్రవరి 20 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 132

# అదానీపై కేసులో ట్విస్ట్

## భారత్ సాయం కోరిన అమెరికా

### మోడీ ఏం చేస్తారు?

**అమెరికా** :కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపంలా మారింది కేంద్రంలోని మోడీ సర్కార్ పరిస్థితి. ఇప్పుడు మోడీకి సన్నిహితుడిగా ముద్రపడిన గౌతం అదానీ విషయంలో అమెరికా విచారణ జరుపుతుండడంతో నరేంద్రమోడీ ప్రభుత్వం ఎలా ముందుకెళుతుందన్నది ఆసక్తిగా మారింది.. ట్రంప్ తో సన్నిహిత సంబంధాలున్న మోడీ తన కు అత్యంత ఆప్తుడిగా ముద్రపడ్డ అదానీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడన్నది ఆసక్తి రేపుతోంది.అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) తాజాగా భారత పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ , ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై ఉన్న ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి భారత న్యాయ మంత్రిత్వ శాఖ సహకారాన్ని కోరింది. ఈ ఆరోపణలు ప్రకారం, అదానీ గ్రూప్ అధినేతలు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ (సుమారు ?2,200 కోట్లు) లంచం ఇచ్చి, అదానీ గ్రీన్ ఎనర్జీ ద్వారా విద్యుత్ కొనుగోలు చేయించారని, కంపెనీ యొక్క వ్యతిరేక అవినీతి విధానాల గురించి అమెరికా పెట్టుబడి దారులను తప్పుదారి పట్టించారని పేర్కొంది.ఎస్ఈసీ, న్యూ యార్క్ జిల్లా కోర్టుకు, గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు నోటీసులు అందించేందుకు భారత న్యాయ మంత్రిత్వ శాఖ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపింది, ఎందుకంటే వారు ప్రస్తుతం భారతదేశంలో ఉన్నారు. అమెరికా కస్టడీలో లేరు.



## గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ రచ్చ..

### కేంద్రప్రభుత్వం వర్సెస్ రాష్ట్రప్రభుత్వం!



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణపైన రచ్చ కొనసాగుతుంది. రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తాము ఇచ్చే భూములకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన పరిహారం సరిపోదని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తు న్నారు. ఈ క్రమంలో నింద కేంద్రం పైన వేయా లని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వమే రైతుల విషయంలో సానుకూలంగా లేదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్నట్టు గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ పరిహారం విషయంలో జరుగుతున్న రచ్చ అంతా ఇంతా కాదు. రైతులు నిరసనలు చేస్తూ భూసేకరణను అడ్డుకుంటున్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం తక్కువ పరిహారం నిర్ణయించటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోతున్నారు. అయితే నేషనల్ హైవే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, ఇందుకు కేంద్రం డబ్బులు చెల్లిస్తుంది.రాష్ట్రప్రభుత్వం సరైన ధర నిర్ణయించి కేంద్రానికి పంపాలని రైతులు కోరుతున్నారు. అయితే కేంద్రమే పరిహారం విషయంలో నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్రమే రైతులకు అన్యాయం చేస్తుందని కేంద్రం చెప్తున్న పరిస్థితి ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిహారం విషయంలో కేంద్రంపై అపవాదు వేయడం సమంజసం కాదుతెలంగాణ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని చెప్తున్న రైతాంగానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తమ మద్దతు తెలిపారు.

## ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### : హరీష్ రాజు



**జన్నారం:** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలాంటప్పుడే గుర్తింపు ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజు అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఇందనపెల్లిలోని ఉప కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం జాతీయ ఆరోగ్య మిషన్ పీఆర్సీటీ సభ్యులు డాక్టర్ రమణ, శ్రీనివాస్ సందర్శించారు.ఈ సంద ర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను, వ్యా ధుల గూర్చి తీసుకుంటున్న చర్యలు, ఉద్యోగులను,మందుల వివరాలను, రిజిస్టర్లను సక్రమ నిర్వర్తించడం వైద్య సిబ్బంది సమయపాలనను వారు అడిగి తెలుసుకున్నారు.వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, రోగులకు మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రోగుల కోసం రూ.లక్షల ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలాగా గర్భవతులకు సూచనలు చేయాలని ఆయన తెలిపారు.డిజిటల్ మిషన్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలను అందించాలని ఆయన సూచించారు.జాతీయ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ పీఆర్సీటీ డాక్టర్లు ఇక్కడి వైద్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అజ్ఞాత వాసాన్ని వీడనున్న కేసీఆర్..

# త్వరలో అమెరికా టూర్



**అమెరికా:**బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాస్ పోర్టు రెన్యువల్ చేసు కోవడం వెనుక ఆయన మనవడు హిమాన్షు ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. చాలా కాలంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో ఉంటున్న కేసీఆర్ ను అమెరికా రమ్మంటూ హిమాన్షు కోరడంతో ఆయన తన పాస్ పోర్టు రెన్యువల్ చేసుకోవాల్సివచ్చిందని చెబుతున్నారు. మన వడి కోరిక మేరకు తొలిసారి అమెరికాలో అడుగుపెడుతున్న గులాబీ బాస్.. అక్కడ తెలంగాణకు చెందిన ఎన్ఆర్ఐలతో ప్రత్యే కంగా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నా యంటున్నారు. దాదాపు రెండు నెలలు కేసీ ఆర్ విదేశీ పర్యటన ఉంటుందని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కేసీఆర్ అమెరికా పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి కనిపి స్తోంది. రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి దాదాపు దశాబ్దకాలం అధికారంలో ఉన్న కేసీఆర్ కేవలం రెండు సార్లు మాత్రమే విదేశీ పర్యటనకు వెళ్లారు. సీఎం హోదాలో ఓ సారి సింగాపూర్, మరోసారు చైనాలో కేసీఆర్ పర్యటించారు. ఇక ఇప్పుడు లైఫ్‌లో ఫస్ట్ టైం అమెరికాకు కేసీఆర్ వెళ్లనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు 14 నెలలగా ఫామ్ హౌజ్ కే పరిమితమైన కేసీఆర్.. ఉన్నట్లుండి అమెరికాకు వెళ్లడం పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.తన మనవడి కోరిక కాదనలేక కేసీఆర్ ఫామ్ హౌస్ లో అజ్ఞాత వాసాన్ని వీడుతున్నారని అంటున్నారు. కేటీఆర్ కుమారుడు హిమాన్షు ఉన్నత చదువుల నిమిత్తం ప్రస్తుతం అమెరికాలోనే ఉంటున్నారు. కేసీఆర్‌కు హిమన్షుతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. మరోవైపు అమెరికా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సైతం కేసీఆర్ ను అమెరికాకు అహ్వానించింది. ఈ మధ్యే ఎర్రవెల్లిలో కేసీఆర్ ను కలిసి ఫోరం చైర్మెన్ లక్ష్మణ్ తో కూడిన 15 మంది సభ్యుల బృందం కేసీఆర్ అమెరికా రావాలని కోరారు. దీంతో అజ్ఞాత వాసాన్ని వీడి అమెరికాలో అడుగుపెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారని చెబుతున్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకు ఊరట

**ఢిల్లీ** :ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, రాధా కిషన్ రావుకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే విధించింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్య లు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చింది.తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్ రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.





### ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్..

## టికెట్‌పై భారీ డిస్కౌంట్

**హైదరాబాద్:**తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు అదిరిపోయే న్యూస్ చెప్పింది. విజయవాడ రూట్‌లో ప్రయా ణించే వారికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది ఆర్టీసీ యాజమాన్యం. లహరి-నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఏకంగా 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అలాగే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం రాయితీ ఇస్తు న్నట్లు వెల్లడించింది. ఈ డిస్కౌంట్ ఆఫర్‌ను ప్యాసింజర్లు ఉపయోగించుకోవాలని సంస్థ కోరింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం సంస్థ అఫీషియల్ వెబ్‌సైట్ సందర్శించాలని రిక్వెస్ట్ చేసింది.

## వనపర్తి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

# 4 వేల కోళ్లు మృతి



**వనపర్తి జిల్లా , ఫిబ్రవరి 19:** జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే ఈరోజు ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోద్చేశారు. అయితే నాలుగువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు.కోళ్లు చనిపోవడంపై రైతు ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.
కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈరోజు ఉదయం నుంచి వరుసగా కోళ్లు చనిపోయాయి.


## మిఠాయిలు పంచితే సస్పెండ్ చేయరా కేటీఆర్?



**హైదరాబాద్:**ఉద్యోగి తన ఉద్యోగాన్ని చేసుకుంటూ పోతే సరి. వ్యక్తిగత అభిరుచుల్ని ప్రదర్శించటం అంత మంచిది కాదు. అందులోనూ రాజకీయ అంశాలకు సంబంధించి మరింత అప్రమత్తంగా ఉండాలి. ఈ విషయంలో చేసే పొరపాట్లకు భారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా స్కూ ల్లో ప్రిన్సిపల్ మిఠాయిలు పంచటం తప్పా? అని ప్రశ్నిస్తున్నారు మాజీ మంత్రి కేటీఆర్.హైదరాబాద్ మహానగర శివారు పరిధిలోని ఒక పాఠశాలలో ప్రిన్సిపల్.. విద్యార్థులకు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మిఠాయిలు పంచటంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై కేటీఆర్ మండిపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు నాడు స్కూల్లో మిఠాయిలు పంచితే తప్పా? అని ప్రశ్నిస్తున్నారు. 14 ఏళ్ల పాటు అహింసాయుత పోరాటం చేసి.. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి.. తెలంగాణ ఆత్మగౌరవాన్నినిలబెట్టిన కేసీఆర్ పుట్టిన రోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా? అని ప్రశ్నిస్తూ.. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డికి వస్తే మాత్రం స్కూల్లో ఆయనకు పూలు చల్లి.. విద్యార్థుల చేత సెల్యూట్ చేయిస్తారా? అని ప్రశ్నిస్తున్నారు.

### ఈరోజు రాత్రి ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

## కీలక నేతలతో భేటీ



**ఢిల్లీ** :ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నేడు రాత్రి ఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు.ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు.

## గ్రూప్-1 బాధితులతో

# బండి సంజయ్ ర్యాలీ

**హైదరాబాద్:** గ్రూప్-1 బాధితులకు మద్దతుగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. నిరుద్యోగులను కలిసేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి నగరంలోని అశోక్ నగర్ లైబ్రరీకి బండి సంజయ్ భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇందులో సంజయ్ తో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇవాళ ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ ను కలిసిన గ్రూప్-1 బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని అభ్యర్థులు వాపోయారు. హాస్టల్లలో చదువుకుంటున్న తమను బయటకు లాక్కొచ్చి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. గట్టిగా ప్రశ్నిస్తే... మాపై నక్సల్స్ అని ముద్ర వేసి భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాముడి వనవాసం మాదిరిగా 12 ఏళ్లపాటు పరీక్షల కోసం ఎదురు చూడాల్సి వచ్చిందన్నారు. తెలుగు అకాడమీ సిలబస్ కూడా చదవాల్సిన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోందని వాపోయారు.



మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
RNI NO : TELTEL/2023/88524
గురువారం, ఫిబ్రవరి 20 2025

# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19.
లక్ష్మీదేవి పల్లి విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి, ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంట గదిలో రాళ్ల పొయ్యి మీద వంట వండటానికి గమనించిన కలెక్టర్ రాళ్ళకు బదులు ఐరన్ తో చేసిన పొయ్యిలను ఉపయోగించాలని సూచి
ంచారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మునగ మరియు కరివేపాకు ను వంటలలో ఉపయోగిస్తున్నారా అని అధికారులను అడిగి, విద్యార్థులకు ఆహారంలో వీటిని ఉపయో గించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి వంటలో ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం మరియు రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మాణం ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఈఓ ద్వారా సైన్స్ ల్యాబ్ మరియు రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి





నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



తంగళ్ళపల్లి ఫిబ్రవరి 19:
తంగాళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ సి అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చిన జిల్లా ఇన్చార్జ్ ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ మరియు కేకే మహేందర్ రెడ్డిలు. మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం ఫిబ్రవరి19మెదక్ టుడే న్యూస్ మెదక్ ప్రతినిధి
బుధవారం హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోకేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియ లో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, సంబంధిత నివేదికలు తయారుచేసి వాటి ఆధారంగా



తదుపరి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అభేదు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రానికి చేరుకున్న టీచర్స్ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా

మెదక్ కలెక్టరేట్ ఫిబ్రవరి 19మెదక్ టుడే న్యూస్ మెదక్ ప్రతినిధి
టీచర్స్ ఎన్నికల విధులు నిర్వహించే నోడల్ అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష,ఎన్నికల విధులను నిజాయితీ నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా నోడల్ అధికారులు ఆదేశించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలిఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల విధులు నిర్వహించే వివిధ నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ నోడల్ అధికారులు. ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రతిది రికార్డు నమోదు చేయాలని, సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు పర్యవేక్షణ చాలా అవసరమని అన్నారు. 100% ఓటర్ స్లిప్పులను పంపిణీ జరగాలని, పోలింగ్ అధికారులు ర్యాండ్ మైజేషన్ పద్ధతిలో పోలింగ్ సిబ్బందికి కేటాయించాలన్నారు ఈవీఎంలు ఉండవు కాబట్టి బ్యాలెట్ పత్రాలు ద్వారా బ్యాలెట్ బాక్స్ లలో ఓటు వేయాలని తెలిపారు. నోటా ఉండదని అన్నారు. పోలింగ్ అధికారులుగా రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉంటారు కాబట్టి వీరికి పోలింగ్ నిర్వహణపై సమగ్ర శిక్షణ అవసరం అని తెలిపారు. ఓటు వేసే వారు విద్యావంతులు కాబట్టి ఏ చిన్న పొరపాటు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కి సకాలంలో చేరుకోవాలని ప్రతి ఒక్కరూ కూడా జిల్లా కలెక్టర్ గారి అరేంజ్ చేసిన వాహనాలలో మాత్రమే వెళ్లాలని ఎవరు కూడా సొంత వాహనాలను వినియోగించి రాదని చెప్పారు. పోలీస్ ఎస్కార్ట్ జోనల్ ఆఫీసర్స్థాయి వారితో మాత్రమే వెళ్లాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ టీచర్స్ ఎన్నికల విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా ,1347 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 వ తారీఖున పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్






నిర్వహించుకున్నామని, 21-02-2025 రోజున రెండో విడతగా పీవోస్ ఏపీవోస్ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స్ విషయంలో 22 మందినినియమించుకున్నామని తెలిపారు. మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట భద్రత కల్పిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరిస్తున్నామని తెలిపారు.



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏండ్ల నిరీక్షణకు1200 మంది లెక్చరర్ ల కళ

**మెదక్ జూనియర్ కళాశాల్లోనే ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యేషన్ విద్యాభివృద్ధి కోసం తుది మెరుపులో భాగంగా ఎమ్మెల్యే ముందడుగు త్వరలోనే ఎస్.ఎస్.సి. స్పాట్ వ్యాల్యేషన్ ను తీసుకువస్తావైద్య రంగంలో మెదక్ జిల్లాను అభివృద్ధిపర్చుతమెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లిరోహిత్**

మెదక్ 19 మెదక్ టుడే న్యూస్ మెదక్ ప్రతినిధి
30 ఏండ్ల మెదక్ ప్రాంత ప్రజల నిరీక్షణకు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విద్యాభివృద్ధిలో భాగంగా మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల స్పాట్ వ్యాల్యేషన్ సెంటర్ ను మెదక్ లోని జూనియర్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ కేటాయించిందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యేషన్ లో భాగంగా గత ముప్పై ఏండ్లుగా ఇక్కడ ఉన్న ఇంటర్మీడియట్ లెక్చరర్ లు దాదాపు 800 మంది నుండి 1200 మంది లెక్చరర్ లు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలోకి వెళ్ళి చేసేవారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ... తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మెదక్ జిల్లాలో కూడా ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యేషన్ సెంటర్ ను నియమించాలని కోరగానే... స్పందించిన ప్రభుత్వం మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యేషన్ సెంటర్ ను జూనియర్ కళాశాలను



నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో 800 మంది నుండి 1200 మంది లెక్చరర్ లకు ఉపశమనం కల్గిందని ఆయన పేర్కొన్నారు.హర్షం వ్యక్తం చేసిన లెక్చరర్లుమెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మెదక్ జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఇంటర్మీడియట్ విద్యార్థుల స్పాట్ వ్యాల్యేషన్ సెంటర్ ను మెదక్ జిల్లాలోనే కేటాయించేందుకు కృషి చేయడమే కాకుండా మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల్లో సెంటర్ ను ఏర్పాటు చేయించినందుకు లెక్చరర్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్ గా, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి కి నియమితులైన సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసిన

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

(కుత్బుల్లాపూర్ )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టి ఏ) మెంబర్ గా , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డి కి హన్మంత్ రెడ్డి నీ శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డికి సహకరించిన హనుమంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డికి సహకరించిన హనుమంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్(బన్నీ), యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

(కూకట్ పల్లి ) కూకట్ పల్లి నియోజకవర్గ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అభివృద్ధి ప్రదాత మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ 115 డివిజన్ లో మారనత చర్చిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలతో కేక్ కట్ చేసి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపి సంబరాలు



చేసు కున్నారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వెళుతున్నారా? మిస్ కావొద్దు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలోని వారు మాత్రమే కాదు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతి కుటుంబానికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తో అనుబంధం ఉంటుంది. తాజాగా ఈ రైల్వే స్టేషన్ ను పెద్ద ఎత్తున డెవలప్ చేస్తు న్నారు. సుమారు రూ.720 కోట్ల అంచనాలతో భారీ ఎత్తున ఈ రైల్వేస్టేషన్ ను డెవలప్ చేస్తున్నారు.మరో రెండేళ్ల వ్యవధిలో వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్ గా మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో భారీ ఎత్తున పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఈ స్టేషన్ కు ఎంట్రీ విషయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ విషయంలో ఏ మాత్రం అప్డేట్ కాకున్నా.. ఇబ్బందులకు గురి కాక తప్పదు. అందుకే..

# కాసు కొట్టు ఇల్లు కట్టు

**ఎదురుగడ్డ ముత్తులింగం కాలనీ లో అక్రమ నిర్మాణం పట్టించుకోని అధికారులు ఎదురుగడ్డ పంచాయతీలో అనేక అక్రమ నిర్మాణాలు మాకు ఏమీ పట్టదు అన్నట్టు చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు చేతులు తడిపితే ఏ నిర్మాణమైన ఇక్కడ చేసుకోవచ్చు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19.
లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో హద్దులు దాటి అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇవేవీ పట్టనట్లు వ్యవహరిస్తు చొద్యం చూస్తున్న పంచాయతీ మండల జిల్లా అధికారులు. 1/70 యాక్ట్ ను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేపడుతున్న ఇవేమీ మాకు పట్టవు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు. ఏజెన్సీ చట్టాలు ఎదురుగడ్డ పంచాయతీకి వర్తించవు అన్న రీతిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న పంచాయతీ సిబ్బంది నోటీసుల ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారి పని ఏంటో వారు చేయలేకపోతున్నా పరిస్థితి. ఇదంతా ఒక ప్లాను ప్రకారమే జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పునాది వేసినప్పుడే అడ్డుపడాల్సిన పంచాయతీ సిబ్బంది నిర్మాణం చేసినా కూడా కల్లుండి చూడలేని రీతిగా వ్యవహరిస్తున్నారని ఎటువంటి సందేహం లేదు. కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి ప్రతిరోజు పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే ఈ నిర్మాణం ఆపోజిట్ రోడ్డున వెళ్ళలి. మండల అధికారులు పంచాయతీలలో పర్యవేక్షించాలి అంటే ఈ అక్రమ నిర్మాణం దాటే వెళ్లాలి అలాంటప్పుడు ఎవరికి కనిపించలేదంటారా లేక ముడుపులు ఏమైనా అందాయ అని అనుకుంటున్న ప్రజలు. ఎదురుగడ్డ పంచాయతీలో కొత్తగా ఇండ్లు కొనుక్కున్న వాళ్ళ దగ్గర నుండి పేర్లు మార్చడం కొరకు లక్షల వసూలు చేస్తున్నారని వినికిడి. ఇటువంటివి దాదాపు ఈ పంచాయతీలోనే పదుల సంఖ్యలో ఉన్నాయంటే మొత్తం మండల వ్యాప్తంగా ఎలా ఉందో పరిస్థితి ఊహించుకోవచ్చు. ఇలాంటివి జరుగుతున్నాయి కాబట్టే అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది వీటిని అరికట్టేది ఎవరు? నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు వాటిని ఆపే ప్రయత్నం ఏ అధికారి చేయలేకపోవడం వంటివి చూస్తుంటే




ఎదురుగడ్డ పంచాయతీలో ఏ విధంగా డబ్బు చేతులు మారుతుందో అర్థమవుతుంది. ఇకనైనా జిల్లా అధికారులు కల్పించుకొని అక్రమ నిర్మాణాలను ఆపాలని తక్షణమే కూల్చివేయాలని కోరుతున్నా ప్రజలు

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్ పిపి వెంకటేశ్వరరావు కి సన్మానం చేయడం జరిగింది



**టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం ఆధ్వర్యంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19.
కొత్తగూడెం డైరెక్టర్ పి అండ్ పి వెంకటేశ్వరరావు కి పి అండ్ పి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వారికిహెడ్ ఆఫీస్ లో వారి చాంబర్లో శాలువ కప్పి పూల మొక్క వారి చేతికి అందించి సన్మానించడం. జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, జాయింట్ సెక్రటరీ వాసి కర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్లు కాగితపు విజయ్ కుమార్ రా సూరి శంకర్ నాగేంద్ర ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్,బ్రాంచ్ సెక్రటరీలు అశోక్ ఫిట్ సెక్రటరీలు సూరజ్, , శైలేష్,,తిరుపతి, భూపతి, కృష్ణ,సాయి కిరణ్, టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సన్మానించడం జరిగింది.

## మనప్రియతమ నాయకులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు గౌ శ్రీ రామసహాయం రఘురామిరెడ్డి జన్మదినం సందర్భంగా




భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19.
కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు, అనారోగ్యలకు పండ్లు పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూణెం. శ్రీనివాస్, వాణి రెడ్డి, సుందర్ లాల్ కోరి, తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి

**సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావుఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19.
కొత్తగూడెం (లక్ష్మీదేవిపల్లి) అనాధలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి అని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా,



కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**అక్రమంగా ఇసుక తరలిస్తే తప్పదు మీకు భారీ మూల్యం అంటున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19.
జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం మరియు నాగారం (పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక విధానాన్ని పరిశీలించారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్థానిక చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

మెదక్ జిల్లా రామాయంపేట మండలం 19 టుడే న్యూస్ మెదక్ ప్రతినిధి
రామాయంపేట మున్సిపాలిటీలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్థానిక చత్రపతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి పురస్కరించుకొని చత్రపతి యువసేన అధ్యక్షులు కన్నాపురం కృష్ణా గౌడ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, బిజెపి నాయకులు శంకర్ గౌడ్,అవినాష్ రెడ్డి,చత్రపతి యువసేన సభ్యులు నవాత్ మహేష్, దోమకొండ రాములు, దోమకొండ చిన్న శ్రీనివాస్, ఎనిశెట్టి అశోక్,





బొందుగుల రాజు, సర్వేయర్ బాలు, చింతల శేఖర్ ,యస్ కే హైమద్ ,హస్నోద్దీన్ ,శ్రీకాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన చూసి బీఆర్ఎస్ లీడర్లకు కళ్ళుమండుతున్నయన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ




తంగళ్ళపల్లి ఫిబ్రవరి 19:
తంగాళ్ళపల్లి మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేటీఆర్ మెప్పు కోసం ఈ ప్రాంతంలో పార్టీ మనుగడ కోసమే గులాబి నేతల అసత్య ఆరోపణలంటూ ఆరోపించారు. పది సంవత్సరాలు ప్రజలను దోచుకున్న నాయకులే ప్రెస్ మీట్లు పెట్టీ మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కేటీఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు అభివృద్ధి మాటున ఎంత దోచుకున్నరో చెప్పితే మంచిగుండని ఎద్దేవా చేశారు.మీలాగా దోపిడీ మార్గాన్ని, అహంకారపూరిత మార్గాన్ని ఎంచుకున్న నేత కాదు కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు. ఓడిపోయిన సైతం ప్రజల మధ్యలో ఉంటు వారికి అండగా నిలుస్తున్న నేత మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది కేటీఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని చెబుతున్న శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డిలపై అసత్య ఆరోపణలు చేస్తే నాలుకలు నేతలు.నిన్నటి రోజు బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మరియు మునిగల రాజు గుగ్గిళ్ళ భరత్ పూర్మని రామలింగారెడ్డి మరియు మండల కాంగ్రెస్ లీడర్లు పాల్గొన్నారు.

